తొలి క్రాంతి NEWS

https://www.tholikranthidaily.in TEL TEL - 12281

# తొలిక్రాంతి

మన గొంతుకకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక..

హైదరాబాద్
బుధవారం
18-6-2025
వెల రూ. 4/-
పేజీలు : 04

Published From : Hydarabad    Editor : Malothu Chandrakala

## బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు

- 10 ఏళ్లు అధికారంలో ఉండినప్పటికీ ఏ అభివృద్ధి తేవలేకపోయింది
- రూ. 500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2





# గో సంరక్షణకు సమగ్ర విధానం

2

హైదరాబాద్ జూన్17 (తొలి క్రాంతి):
రాష్ట్రంలో గోవుల సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాల అధ్యయనానికి ముగ్గురు అధికారులతో ముఖ్యమంత్రి ఉన్న తస్థాయి కమిటీని నియమించారు.

- ముగ్గురు అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- తొలి దశలో నాలుగు ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు
- అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనబర్చాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం

- అభివృద్ధి చేసి చూపిస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం
- మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

2



## వచ్చే 2 నెలలు అత్యంత కీలకం

- ఆగస్టు 15 నాటికి దరఖాస్తులను పరిష్కరించాలి
- ధరణి పోర్టల్ వల్ల ప్రతి గ్రామంలో భూ సమస్యలు
- భూ భారతి చట్టం ద్వారా సమస్యలకు పరిష్కారం చూపాలి
- ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా కలెక్టర్లు పని చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2



## నేటి నుంచి టెట్ పరీక్షలు

- నేటి నుంచి 30 వరకు ఎగ్జామ్స్
- 9 రోజుల పాటు 16 సెషన్‌లలో పరీక్షలు
- 15 జిల్లాల్లో 66 కేంద్రాల ఏర్పాటు చేసిన అధికారులు

2

## యోగా ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది

- యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

2





## జులై 17న ఢిల్లీకి సెగ తగలాల్సిందే



- రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

- ఢిల్లీ పాలకులకు తెలంగాణ బీసీల పౌరుషాన్ని చాటుతాం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రైల్ రోకో

2

- బిల్లును ఆమోదించకపోతే తీవ్ర స్థాయిలో రైల్ రోకో చేస్తాం

## ఇజ్రాయెల్‌కు జీ7 దేశాలు మద్దతు

2



## ఇరాన్- ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు

2

- తెలంగాణ పౌరుల కోసం ఢిల్లీలో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు

## ఖనిజ రంగంలో స్వయం సమృద్ధి లక్ష్యం

2

- ఖనిజ సరఫరా వ్యవస్థ బలోపేతంపై కిషన్ రెడ్డి సమీక్ష

న్యూ ఢిల్లీ జూన్17(తొలి క్రాంతి):
కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రేర్ ఎర్త్, కీలక ఖనిజాల భద్రతపై ప్రత్యేక అంతర్ మంత్రిత్వ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అణుఊర్జా, ఉక్కు, భారీ పరిశ్రమలు, వాణిజ్య శాఖల అధికారులతో పాటు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామి కూడా పాల్గొన్నారు.



తొలి క్రాంతి
బుధవారం 18 జూన్ 2025

# బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు



## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ జూన్17 (తొలి క్రాంతి)రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుంటే, టీఆర్ఎస్ పార్టీ ఓర్చుకోలేక అసత్య ప్రచారానికి దిగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. టీఆర్ఎస్ 10 ఏళ్లు అధికారంలో ఉండి నప్పటికీ రాష్ట్రానికి ఏ అభివృద్ధి తేవలేకపోయిందని, వారు సంపాదించిన ప్రతి రూపాయిని దోచే ఆలోచనతో ఉన్నారని విమర్శించారు. అందుకే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు.రూ. 38 వేల కోట్లతో నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష కోట్ల రూపాయలకు పెంచి దోచుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పనికిరానిదైపోయిందని భట్టి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రైతుల సంక్షేమంపై ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందంజలో ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు వాడిన విద్యుత్‌కు ఉన్న బకాయిలను కూడా ఇప్పటి ప్రభుత్వం చెల్లించి ఉచిత కరెంటు అందిస్తోందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు కేవలం 9 రోజుల్లోనే జమ అవుతాయని చెప్పారు. ఏడాదికి రూ. 70 వేల కోట్లు, ఐదేళ్లలో రూ. 3.5 లక్షల కోట్లు ఖర్చు పెట్టబోతున్నామని స్పష్టం చేశారు.ఇంత భారీ మొత్తాన్ని రైతుల కోసం ఖర్చు పెట్టిన ప్రభుత్వం దేశంలో ఇంకెక్కడా లేదని వ్యాఖ్యానించారు.రూ. 500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తుండటంతోపాటు, పారిశ్రామిక, సంక్షేమ, వ్యవసాయ రంగాల్లో సమగ్ర అభివృద్ధి జరుగుతోందని భట్టి విక్రమార్క వివరించారు.

# జులై 17న ఢిల్లీకి సెగ తగలాల్సిందే



## రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ జూన్17(తొలి క్రాంతి):తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం పోరాటం ముదురుతోంది. ఈ దిశగా జూన్ 17న మెదక్‌లో తెలంగాణ జాగృతి యూపీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు.**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం జులై 17న రాష్ట్రవ్యాప్తంగా రైల్ రోకో కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రకటించారు.కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించకుండా ఎన్నికలు జరపాలని చూడటం సరైంది కాదని కవిత హెచ్చరించారు. "సమాజంలో 56 శాతం మంది బీసీలకు న్యాయం చేయాలన్న డిమాండ్ మానవ హక్కులు కాదా?" అని ప్రశ్నించారు. బీసీ మహిళలకు రాజకీయ అవకాశాల్లో స్థానమే లేదని, మహిళా రిజర్వేషన్లలో బీసీలకు ఉపకోటా ఉండాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.

తెలంగాణ జాగృతి యూపీఎఫ్ ఒత్తిడితోనే రాష్ట్ర అసెంబ్లీలో మూడు బీసీ బిల్లులు ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. రాజకీయాల్లో ఎన్నడూ ప్రాతినిధ్యం లేని అనేక కులాలు బీసీల్లో ఉన్నాయని, వార్డు మెంబర్లు, సర్పంచ్‌లు కూడా లేకుండా పోతున్న కులాల కోసం పోరాటం కొనసాగుతుందని చెప్పారు."ఢిల్లీ పాలకులకు తెలంగాణ బీసీల పౌరుషాన్ని చాటుతాం. బిల్లును ఆమోదించకపోతే తీవ్ర స్థాయిలో రైల్ రోకో చేస్తాం" అని ధీమాగా తెలిపారు.

అన్ని బీసీ సంఘాల నాయకులను కలుపుకొని రైల్ రోకో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై కవిత మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పంపించగానే చేతులు దులిపుకుందన్నారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లుపై మాట్లాడలేదని విమర్శించారు. "రఘునందన్ రావు బీసీల కోసం ఎందుకు మాట్లాడటం లేదు?" అని ఆమె ప్రశ్నించారు. మెదక్‌లోని రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కాకుండా కొన్ని బీసీ నాయకులను బెదిరించే ప్రయత్నాలు జరిగాయని దీని వల్ల వారి భయం బయట పడిందని తెలిపారు. గ్రామ పంచాయతీల వారీగా కుల గణన వివరాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# వచ్చే 2 నెలలు అత్యంత కీలకం



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్ జూన్17(తొలి క్రాంతి):తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశమని, గత ప్రభుత్వం ధరణి పోర్టల్ వల్ల చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నాయని, భూ భారతి చట్టం ద్వారా ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయా జిల్లా కలెక్టర్లకు సూచించారు. కొత్తగా నియమితులైన సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, సిద్ధిపేట కలెక్టర్ హైమావతి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, నిజామాబాద్ కలెక్టర్ వినయకృష్ణారెడ్డి, స్టాంప్స్& రిజిస్ట్రేషన్ స్పెషల్ సెక్రటరీ రాజీవ్‌గాంధీ హనుమంత్ సచివాలయంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూములకు సంబంధించి రైతులు అనుభవించిన కష్టాలకు, బాధలకు విముక్తి కల్పించేలా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వచ్చే రెండు నెలలు రెవెన్యూ శాఖకు అత్యంత కీలకమైనవని, భూ సమస్యల పరిష్కారానికి గడువుగా నిర్ణయించిన ఆగస్టు 15 నాటికి న్యాయబద్ధమైన అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన మొదలై ఏడాదిన్నర అవుతుందని, ఎవరూ ఊహించని రీతిలో భూ సమస్యలను పరిష్కరిస్తూ, సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని మంత్రి అన్నారు. ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలుచేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని మంత్రి సూచించారు.

# ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం



## మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

హైదరాబాద్ జూన్17(తొలి క్రాంతి): భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు. జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉన్నప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు ఉచిత బస్ ప్రయాణం ఎందుకు ఇస్తున్నారు అని విమర్శిస్తున్నారు.. ఎందుకు ఇస్తున్నామో మహిళలను అడగండి అని సూచించారు. ఇక, గోదావరి నది జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ముందు మా రాష్ట్రానికి నీరు ఇచ్చిన తర్వాతే పక్కా రాష్ట్రాలకు నీటిని తరలించాలని అప్పుడే చెప్పామని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

# గో సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించండి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ జూన్17 (తొలి క్రాంతి):రాష్ట్రంలో గోవుల సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాల అధ్యయనానికి ముగ్గురు అధికారులతో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి కమిటీని నియమించారు.పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ , దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ , వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తో కూడిన కమిటీ ఈ విషయంలో లోతైన అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.రాష్ట్రంలో గో సంరక్షణపై ముఖ్యమంత్రి తన నివాసంలో మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు ఉన్నతాధికారుల సమావేశంలో సమీక్షించారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు.కోడె మొక్కులు చెల్లించే దేవాలయాలైన వేములవాడ, యాదగిరిగుట్టతో పాటు, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు సంవర్ధక శాఖ విశ్వవిద్యాలయం సమీపంలో తొలుత గోశాలలు నిర్మించాలని చెప్పారు. భక్తులు సమర్పించే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనపర్చాలని, వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల ఉండాలని చెప్పారు.భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని.. స్థలాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ



మృత్యువాత పడుతున్నాయని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితులను అధిగమించి గోవుల సంరక్షణే ధ్యేయంగా తొలుత రాష్ట్రంలోని నాలుగు ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సూచించారు.గో సంరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చయినా వెనుకాడదని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులు రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను సీఎం కి అందజేశారు.

# నేటి నుంచి టెట్ పరీక్షలు

హైదరాబాద్ జూన్17(తొలి క్రాంతి):తెలంగాణ రాష్ట్రంలో నేటి నుంచి టెట్ పరీక్షలు ప్రారంభమై.. జూన్ 30వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు రెండు షిఫ్టులలో ఆన్‌లైన్ పద్దతిలో నిర్వహించబడతాయి. మొదటి షిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి 11:30 వరకు జరగనుండగా.. రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 2:00 నుంచి 4:30 గంటల వరకు కొనసాగనుంది. సుమారు తొమ్మిది రోజుల పాటు 16 సెషన్‌లలో పరీక్షలు జరగనున్నాయి. 15 జిల్లాల్లో 66 పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, మహబూబ్‌నగర్, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్ జిల్లాల్లో కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే, ఈ పరీక్షలకు 1, 83, 653 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు.అభ్యర్థులకు సూచనలు: టెట్ పరీక్షలు రాసే అభ్యర్థులు హాల్ టికెట్లు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి..జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి.. పరీక్షకు సంబంధించిన



పూర్తి షెడ్యూల్, ఇతర వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించండి. పరీక్షలు రాసే అభ్యర్థులు గంట ముందే ఎగ్జామ్ సెంటర్ కు చేరుకోవాలి.. స్మార్ట్ వాచీలు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవు.. హాల్ టికెట్స్ మీద ఒరిజినల్ కలర్ ఫోటోను మాత్రమే అతికించాలి.. హాల్ టికెట్ తో పాటు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్ లాంటివి వెంట తీసుకెళ్లండి..

# యోగా ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది

## - యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి

## - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

న్యూ ఢిల్లీ జూన్17(తొలి క్రాంతి):యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్యం గురించి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని నెలకొల్పడానికి కూడా తోడ్పడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను ప్రధాని విడుదల చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించుకోబోతున్నాం. గత పదేళ్లుగా యోగా కేవలం భారతదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ చేరువై వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతోంది. అది మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది విశాఖపట్నం కేంద్రంగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా.. ఒక భూమి.. ఒక ఆరోగ్యం..' అనే థీమ్‌తో జరుపుకోబోతున్నాం' అని ప్రధాని పేర్కొన్నారు.యోగా మన సంస్కృతిలో ఒక అంతర్భాగం. ఇది శరీరం, మనసు మధ్య సమతుల్యతను సాధించడంలో సహాయపడుతుంది. శారీరకంగా, మానసికంగా స్వావలంబన పొందిన పౌరులు దేశ నిర్మాణంలో మరింత కీలక పాత్ర పోషించగలరు. దేశవ్యాప్తంగా ప్రతి పంచాయతీ పరిధిలో జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో వీలనంత ఎక్కువ మందిని భాగస్వామ్యం చేయాల'ని ప్రధాని మోదీ అకాంక్షించారు



# ఇజ్రాయెల్‌కు జీ7 దేశాలు మద్దతు

**- ఇరాన్-ఇజ్రాయెల్ వార్‌పై జీ7 దేశాల సంయుక్త ప్రకటన**
**- దాడులను ఇరాన్ విరమించుకోవాలని ప్రకటన**

కెనడా జూన్17(తొలి క్రాంతి): ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ యుద్ధ పరిస్థితుల్లో జీ7 దేశాలు (కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్) ఇజ్రాయెల్‌కు మద్దతు ప్రకటించాయి. కెనడాలోని కననాస్కిస్‌లో జరిగిన జీ7 సదస్సులో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా జీ7 నాయకులు ఇజ్రాయెల్‌కు స్వీయ రక్షణ హక్కు ఉందని, మధ్యప్రాచ్యంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడాలని జీ 7 దేశాలు తెలిపాయి. జూన్ 13 నుంచి కొనసాగుతున్న సైనిక ఘర్షణల నేపథ్యంలో ఇరాన్‌ను "ప్రాంతీయ అస్థిరత ఉగ్రవాదానికి మూలం"గా జీ7 దేశాలు ఆరోపించాయి. ఇరాన్-ఇజ్రాయెల్ వార్‌పై జీ7 దేశాల సంయుక్త ప్రకటన చేశాయి. ఇరాన్ దాడులను విరమించుకోవాలని ప్రకటించాయి. ఇరాన్ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదని జీ-7 దేశాలు ముక్తకంఠంతో తెలిపాయి. అలాగే యుద్ధ ప్రభావంతో అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై ప్రభావం పడనుందని, అంతా అప్రమత్తంగా ఉండాలని జీ-7 దేశాల సూచించాయి



# ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు

**- తెలంగాణ పౌరుల కోసం ఢిల్లీలో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు**

హైదరాబాద్ జూన్17 (తొలి క్రాంతి):ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయా దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ పౌరుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు.ఈ కేంద్రం విదేశాల్లో ఉన్న తెలంగాణ పౌరులకు అత్యవసర సమయంలో సహాయం అందించడానికి ఏర్పాటైంది. బాధితులు తమ వివరాలు తెలిపేందుకు అధికారుల ఫోన్ నంబర్లను కూడా ప్రభుత్వం విడుదల చేసింది.హెల్ప్‌లైన్‌కు సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లు:వందన, ఐపీఎస్, పీఎస్ రెసిడెంట్ కమిషనర్: +91 98719 99044 జి. రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్: +91 96437 23157 జావేద్ హుస్సేన్, అనుసంధాన అధికారి: +91 99100 14749 చక్రవర్తి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్: +91 99493 51270ఈ హెల్ప్‌లైన్ సెంటర్ కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించడంతో పాటు, విదేశాల్లోని వారి బంధువులతో సంబంధాన్ని సులభతరం చేస్తుంది.



# ఖనిజ రంగంలో స్వయం సమృద్ధి లక్ష్యం

## కిషన్ రెడ్డి

న్యూ ఢిల్లీ జూన్17(తొలి క్రాంతి):కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రేర్ ఎర్త్, కీలక ఖనిజాల భద్రతపై ప్రత్యేక అంతర్ మంత్రిత్వ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అణుఊర్జా, ఉక్కు, భారీ పరిశ్రమలు, వాణిజ్య శాఖల అధికారులతో పాటు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామి కూడా పాల్గొన్నారు.ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక శక్తి (ఎనర్జీ), జాతీయ భద్రతకు కీలకమైన ఖనిజాల సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు అనుసరించాల్సిన మార్గాలపై ఈ సమాశేశంలో చర్చించారు. మైనింగ్ నుంచి రిఫైనింగ్ వరకు.. అలాగే ఆఖరి వినియోగ దశ వరకు మొత్తం వ్యవస్థను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టడంపై ఈ మీటింగ్‌లో కీలక చర్చ జరిగింది.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రం ప్రారంభించిన జాతీయ కీలక ఖనిజ మిషన్ అమలు ప్రణాళికలపై సమీక్ష జరిపారు. ఖనిజ రంగంలో స్వయం సమృద్ధిని సాధించడంపై ప్రభుత్వం ఆత్మనిర్భర్ దృష్టితో వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు."విలక్షణ, కీలక ఖనిజాల సరఫరా వ్యవస్థను బలపరచడం.. వాటి వినియోగ ప్రక్రియలను మెరుగుపరచడం ద్వారా దేశాన్ని ఆత్మనిర్భరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.






## మిరాకిల్ మైండ్ స్కూల్ బస్ సీజ్

## .బస్సులకు బ్రేక్ చేయించండి : ఎం వి ఐ శ్రీనివాసరావు

సత్తుపల్లి, జూన్ 17 తొలి క్రాంతి:ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వానికి టాక్స్ చెల్లించకుండా విద్యార్థులను పాఠశాలకు చేరవేస్తున్న సిద్ధారం రోడ్లో గల మిరాకిల్ మైండ్ పాఠశాలకు సంబంధించిన స్కూల్ బస్సును మంగళవారం సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే .ఎన్. శ్రీనివాసరావు కేసు నమోదు చేసి సీజ్ చేశారు.బ్రేక్ చేయించకుండా వాహనాలు నడపవద్దని గత నెల రోజులుగా తాను ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, పత్రికా ప్రకటన ద్వారా విద్యా సంస్థల యాజమాన్యాల వారికి తెలపడం జరిగిందన్నారు.అయినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా బ్రేక్ చేయించకుండా, టాక్స్ లు కట్టకుండా బస్సులు నడపడం చేఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. కండిషన్ లేకుండా, బ్రేక్ చేయించకుండా నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.



## మీకు నేనున్నా..బాగా చదువుకోండి

**- జహీరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె. ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు రాత పుస్తకాల అందజేత**
**- కొనసాగుతున్న సామాజిక సేవ**

జహీరాబాద్, జూన్ 17 తొలి క్రాంతి: విద్యార్థుల ఏవైనా ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్న, వ్యక్తిగత ఇబ్బందులు ఉన్న తన వద్దకు సమస్యలు తీసుకురావాలని జహీరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నేత కే ప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలంలో గల సజ్జాపూర్ గ్రామంలో 1వ తరగతి నుండి 5 వ తరగతి వరకు చదువుతున్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కె.ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా నోట్ బుక్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ.. గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే సమస్యలు తన వద్దకు తీసుకురావాలని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు విద్యార్థులకు తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.నేటి విద్యార్థులే రేపటి పౌరులను వారిని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉపాధ్యాయులకు ఉందనన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# చిన్నారి చదువులకు అంగన్వాడీ బాట

* అశ్వారావుపేటలో వినూత్నంగా 'అమ్మ మాట-అంగన్వాడి బాట'
* చిన్నారులతో అక్షరాభ్యాసం, పాటలతో కార్యక్రమం
* పోషకాహారం పంపిణీ.. త్వరలో బిరియానీ అందజేత

**అశ్వారావుపేట, జూన్ 17 తొలి క్రాంతి: చిన్నారి విద్యాభ్యాసానికి బాట వేసేలా అశ్వారావుపేట మండలంలో 'అమ్మ మాట – అంగన్వాడి బాట' కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమాన్ని సిడిపిఓ కె. ముత్తమ్మ సారథ్యంలో గాండ్లగూడెం, గుమ్మడవల్లి సెక్టార్లు సహా పలు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా చిన్నారులచే పాటలు, అక్షరాభ్యాసం వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టారు.**

అంగన్వాడీ టీచర్ సోదరీమల్ల సమక్షంలో స్థానిక గ్రామస్తుల సహకారంతో విద్యార్థుల భాగస్వామ్యంతో విద్యా ప్రాథమికతపై చైతన్యం కల్పించారు.సిడిపిఓ ముత్తమ్మ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్వాడీ సెంటర్లలో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు. "నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ స్థాయిల్లో చదివే చిన్నారులకు సులభమైన బోధన, సుందరమైన పాఠ్య పుస్తకాలతో మంచి విద్యను అందించేందుకు అంగన్వాడీ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయి," అని ఆమె వివరించారు.ఇటీవల జననం పొందిన శిశువుల తల్లులు, గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, రుచికరమైన పోషకాహారాన్ని వారికి అందిస్తున్నామని ఆమె తెలిపారు. త్వరలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాల్లో బిరియానీ వంటి ఐటెంలు కూడా పంపిణీ చేయనున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు టి. రమాదేవి, ఎన్. సౌజన్య, అంగన్వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, లక్ష్మీ ప్రభావతి, టీచర్లు, ఆయాలు, చిన్నారి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.అంగన్వాడీ సెంటర్లు చిన్నారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను రెండు సంవత్సరాల వయస్సు నిండగానే ఈ కేంద్రాల్లో చేర్పించాలని సిడిపిఓ విజ్ఞప్తి చేశారు.







### ఇందిరమ్మ గృహాల విషాదగాథ:

## గిరిజన తండాల్లో వ్యతిరేక స్వరం

**పేదల కలల్ని చూరలు చేసిన 'ఇందిరమ్మ' లిస్టులు**
**ధనవంతులకు ఇల్లు –నిజంగా ఇది 'ఇందిరమ్మ' హక్కా?**
**కమిటీల చేతుల్లో ప్రజా న్యాయం గల్లంతు**
**అధికారుల మౌనమే పేదల బాధలకు కారణమా?**

భద్రాద్రి బ్యూరో, జూన్ 17 తొలి క్రాంతి:ఇందిరమ్మ గృహ పథకం... పేదల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సంకల్పంతో రూపుదిద్దుకున్న ఈ పథకం ఇప్పుడు గిరిజన తండాల్లో విషాదగాథగా మారుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న ఈ ఇళ్లు, ఓవైపు పార్టీ కార్యకర్తలకు ఆనందం పంచుతుంటే... మరోవైపు నిస్సహాయ పేదలకు మాత్రం కన్నీటిని మిగులుస్తున్నాయి.పలు గ్రామాలు, తండాల ప్రజలు ఓ స్వరం చెబుతున్నారు – "మా పేరు లిస్టులో ఉంది, కానీ ఇండ్ల లాభం మాత్రం మాకు రాలేదు!" అధికార లిస్టుల్లో పేర్లు ఉన్నప్పటికీ, గ్రామస్థాయిలో కమిటీల చేత గోప్యంగా తొలగించబడుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. అశ్వరావుపేట మండలంలో, ముఖ్యంగా కోయ గిరిజన గ్రామాలు, తండాల్లో ఈ తప్పుడు విధానాలకు తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.ఇల్లు పొందిన వారి విశ్లేషణ చూస్తే – భూస్వాములు, డాబా గల గృహదారులు, ట్రాక్టర్లు కలిగినవారు, పార్టీ లీడర్ల బంధువులు ముందున్నారు.




**కానీ, నిజంగా పడిగాపులు కాసే నిరుపేద కుటుంబాలు – తమ హక్కుని కోల్పోయారు. "ఓట్లు వేసిన దళితులు గిరిజనుల కోసం కాదు, ఓట్లు వేయించే ధనిక నేతల కోసం ఇల్లు!" అంటూ ప్రజలు బహిరంగంగా వాపోతున్నారు.ప్రభుత్వ అధికారుల చేతుల్లో ఉన్న ఆధికారాలను, కొందరు కమిటీలు తమ ప్రైవేట్ సాధనంగా మలుచుకున్నారని ప్రజల ఆరోపణలు. జిల్లా కేంద్రాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోనూ, ఇదే పద్ధతిలో అనేక మండలాల నుంచి ఇదే మాదిరి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.పార్టీ కార్యకర్తలు మాత్రం – "ఇదే నిజమైన ప్రజాహిత పథకం" అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ, పేదల నోటి మాటలు మాత్రం ఈ పథకం నిజమైన ముఖచిత్రాన్ని బయటపెడుతున్నాయి.**

"ఇల్లు లేదు కాదు... మాకు ఇవ్వడం లేదు!" అంటూ వారంతా ఒకే స్వరంతో వేదనను వెలిబుచ్చుతున్నారు.ముగింపు నోటు:ఇల్లు అనేది ఒక ఆశ. ఒక జీవనాధారం. ఒక గొప్ప కల. కానీ ఆ కలల్ని సజీవంగా నాశనం చేస్తూ – కమిటీలు, అధికారుల నిర్లక్ష్యం, పార్టీ అధికార దుర్వినియోగం కలిసిపోయి.. పేదల గుండెల్లో విషాదాన్ని నింపుతున్నాయి. ఇది 'ఇందిరమ్మ' కల కాదు – ఇది 'ఇందిరమ్మ' అన్యాయం.ప్రభుత్వం ఇకనైనా నిరుపేదలకు... అర్హత కలిగినటువంటి నిరుపేదలకు ఇల్లు మంజూరు చేస్తే బాగుంటుందని కార్యకర్తలకు ధనవంతులుకు ఇల్లు ఇస్తే కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఇకనైనా ప్రభుత్వం మంచి ఆలోచన చేయాలని పలువురు వేడుకుంటున్నారు.





### పట్టాలు పంపిణీభూమి పూజ కార్యక్రమం

అశ్వరావుపేట, జూన్ 17 తొలి క్రాంతి:అశ్వరావుపేట మండలం గాండ్లగూడెం గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు పట్టాల పంపిణీ భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో పి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుల ఇంటి ముందు భూమిపూజలు నిర్వహించారు. లబ్ధిదారులు త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలని సూచిస్తూ, ప్రభుత్వం ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# ప్యాకేజీ స్టార్లతో కాదు... పార్టీ భవిష్యత్తు కార్యకర్తల



### స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ... చర్చలకు తెరలేపిన ప్రజలు

### పదవి, ప్యాకేజీ కోసం పార్టీలు మారే నేతలపై ప్రజల్లో అసంతృప్తి

### కార్యకర్తలే పార్టీకి ప్రాణం... నాయకత్వం అప్రమత్తంగా ఉండాలి

**భద్రాద్రి బ్యూరో, జూన్ 17 తొలి క్రాంతి: స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ, తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఓ సుదీర్ఘ చర్చ ప్రజల్లో నడుస్తోంది. రాజకీయ పార్టీల నడక దిశపై, నాయకత్వ నిర్ణయాలపై ప్రజలు తీవ్రమైన విశ్లేషణలు చేసుకుంటున్నారు. ముఖ్యంగా 'ప్యాకేజీ స్టార్ల' అనే పదమే ఇప్పుడు ప్రతి గ్రామానికి, మండలానికి విన్నపమే అయ్యింది.**

**ఎన్నికలు సమీపిస్తుంటే చాలు...**

కొన్ని వేలల లావాదేవీలతో, పదవుల హామీలతో పార్టీల్లోకి చేరే నేతల పట్ల ప్రజల్లో స్పష్టమైన నిరాసక్తత కనిపిస్తోంది. గతంలోనూ ఇలా పార్టీలు మార్చి, ప్యాకేజీలు అందుకుని చేరిన చాలా మంది నాయకులకు ఓట్లు పడకపోవడం, ప్రజలు వారిని తిరస్కరించిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. కానీ రాజకీయ పార్టీలు మాత్రం మరువలేకపోతున్నాయి!

**ప్యాకేజీ తాత్కాలికమే... జనాభారం శాశ్వతం కాదు**

ప్యాకేజీల కోసం పార్టీలోకి వచ్చే నాయకులు, ఆ ప్యాకేజీ ముగిసిన వెంటనే మళ్లీ మరో పార్టీలోకి వలస వెళతారు. వారి ఉండిక కూడా తాత్కాలికమే. అయితే పార్టీకి, జెండాకు నమ్మకంగా నిలిచే కార్యకర్తలు మాత్రం పార్టీకి పునాదులవుతారు. వారే ప్రచార యోధులు, వారే ఓట్ల వారసులు. అలాంటి వారిని నిర్లక్ష్యం చేసి, ప్యాకేజీ నేతలకు మొగ్గు చూపడం పార్టీల దుర్వినియోగమే.


**ఓట్లలో రానీ పేరుగానే ఎందుకు తిరుగుతున్నారు?**

ప్రజలు గుసగుసలాడటం కాదు, ఇప్పుడు బహిరంగంగానే మాట్లాడుతున్నారు – "ప్యాకేజీ నేతలతో మాకు అవసరం లేదు, మేం జెండా పట్టుకున్న కార్యకర్తలే నమ్ముతాం" అని. ప్రజలు గుర్తు చేస్తున్నారు – ఎన్నో ఎన్నికల్లో, డబ్బుకు కట్టుబడి పార్టీల మధ్య తిరిగిన నాయకులకు ఓటేయలేదని. తమ సమస్యలు తెలుసుకునే కార్యకర్తలను మాత్రమే నమ్ముతామని వాళ్ల అభిప్రాయం.

### పార్టీలు చర్యలు తీసుకోకపోతే పాతాళమే గమ్యం

ఎన్ని పార్టీలైనా సరే, కార్యకర్తలే ఆయువుపట్టు. అయితే వ్యక్తిగత స్వార్థం కోసం పదవుల కోసం పార్టీలను మారే, భూస్వామ్య స్థాయి పెంచుకునే నాయకులకు మద్యం కలిపి పార్టీలో చేర్చుకుంటే, పార్టీలకు పతనమే భవిష్యత్తు. ప్రజలు పార్టీలు మారే నాయకులకు 'స్వార్థ నేతలు'గా ముద్ర వేస్తున్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుని, కార్యకర్తలకు గౌరవం ఇస్తేనే ప్రజల్లో పార్టీలు తిరిగి విశ్వాసాన్ని పొందగలవు.

పార్టీలకు నేటి కాలంలో బలమైన కార్యాచరణ, విశ్వాసం, ఓటర్ల భద్రతే అవసరం. అవన్నీ కార్యకర్తల నుంచే వస్తాయి. పైకి పెద్ద పెద్ద స్టార్లను ప్యాకేజీలతో చేర్చుకున్నా... ఓటర్ల మనసుల్లో స్థానం పొందేది మాత్రం నిజాయితీగా పనిచేసే కార్యకర్తలే. కాబట్టి, పార్టీలు ఇకనైనా అప్రమత్తం కావాలి. ప్యాకేజీ స్టార్ల కన్నా పార్టీకి జెండా పట్టే వాడు ఎంతో గొప్పవాడు!



తొలిక్రాంతి
https://www.tholikranthidaily.in TEL TEL - 12281
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక..
బుధవారం
18 జూన్ 2025



## అశ్వారావుపేట కాంప్లెక్సులో సమ్మిళిత విద్యాదినోత్సవం

అశ్వారావుపేట, జూన్ 17 తొలి క్రాంతి:బడిబాటలో భాగంగా అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని పలు పాఠశాలల్లో సమ్మిళిత విద్యాదినోత్సవం, బాలికా విద్యాదినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ప్రారంభించిన కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రత్యేక బోధన జరుగుతుందని ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక ఉపాధ్యాయుడిని నియమించిందని వీరి ద్వారా ప్రత్యేకఅవసరాలు కలిగిన పిల్లలను బడిలో చేర్పించామని తెలిపారు. అదేవిధంగా బాలికావిద్యాదినోత్సవాన్ని పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం బాలికా విద్యాభివృద్ధికొరకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించిందని బాలికలు సాధికారికతను సాధించాలని ప్రతిరోజు పాఠశాలకు హాజరు కావాలని తెలిపారు. బాలికలందరికి వారు ఆరోగ్యపరంగా , సమాజపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించివివరించారు. ఈ కార్యక్రమంలో బాలికా సాధికారికత కమిటి కన్వీనర్ పర్వీన్, ప్రత్యేక విద్య ఉపాధ్యాయుడు రాంమ్మోహన్, సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## భూభారతితో భూ సమస్యల పరిష్కారంలో వేగం

అశ్వారావుపేట మండలంలో రెవెన్యూ సదస్సులురైతుల నుంచి భారీగా దరఖాస్తులుభూభారతిని సద్వినియోగం చేసుకోవాలని అధికారుల పిలుపుఅశ్వారావుపేట, జూన్ 17 తొలి క్రాంతి:భూభారతి ప్లాట్‌ఫాం ద్వారా భూముల సంబంధించిన సమస్యలు వేగంగా పరిష్కారమవుతున్నాయని తాసిల్దార్ రామకృష్ణ తెలిపారు. అశ్వారావుపేట మండలంలోని ప్రధాన కేంద్రంతో పాటు పలు రెవెన్యూ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో రైతులు పెద్ద సంఖ్యలో హాజరై తమ భూసంబంధిత సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు అందజేశారు. ఆన్‌లైన్‌లో కనిపించే వివరాల్లో తేడాలు, భూ ఖాతా సమస్యలు, వారసత్వ హక్కుల మార్పులు వంటి అనేక అంశాలపై అధికారులు రైతులకు వివరణలు ఇచ్చారు. అనేక సందేహాలను అధికారులు తీర్చారు.ఈ సందర్భంగా తాసిల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ, "ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి డిజిటల్ వ్యవస్థ ద్వారా భూ సమస్యలు సులభంగా, పారదర్శకంగా పరిష్కరించబడతాయి. ప్రతి రైతు దీనిని సద్వినియోగం చేసుకోవాలి. అనవసరంగా కార్యాలయాలు చుట్టే అవసరం లేకుండా చేసేందుకు ఇది అద్భుతమైన మార్గం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, వీఆర్ఏలు, ఇతర రెవెన్యూ సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో కూడా ఇటువంటి సదస్సులు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## కలెక్టర్‌గా ముజమ్మిల్ ఖాన్ సేవలకు ఘనంగా వీడ్కోలు

### ప్రత్యేకతను చాటుకున్న కలెక్టర్‌కు శాలువాతో సత్కారం



ఖమ్మం, జూన్ 17 తొలి క్రాంతి: ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన ముజమ్మిల్ ఖాన్ తన పాలనలో ప్రత్యేకతను చాటుకున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. బదిలీపై వెళ్లనున్న ముజమ్మిల్ ఖాన్‌కు మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన శాలువా కప్పి, బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, "ఖాన్ జిల్లాలో బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే నిబద్ధతతో పని చేశారు. ప్రజాసేవకు న్యాయం చేస్తూ, పాలనలో తనదైన ముద్ర వేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నాం," అని తెలిపారు.

## ఔత్సాహిక మహిళలకు పారిశ్రామిక అభిముఖత
## భద్రాద్రిలో అవగాహన సదస్సు నిర్వహణ



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 తొలి క్రాంతి:గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక బృందాల్లోని మహిళలను పారిశ్రామిక రంగంలోకి తీసుకురావడం లక్ష్యంగా భారత ప్రభుత్వ పథకంగా అమలవుతున్న ''ఎంఎస్ఎంఇ అభివృద్ధి ప్రగతికి ప్రోత్సాహం'' కార్యక్రమంలో భాగంగా, మహిళ పారిశ్రామిక సంఘం – అలీప్ ఆధ్వర్యంలో తెలంగాణ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ), గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సంయుక్తంగా అవగాహన సదస్సును నిర్వహించారు.మంగళవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని పాత డిఆర్‌డిఏ కార్యాలయంలో ఈ సదస్సు జరిగింది. ఔత్సాహిక మహిళలకు పారిశ్రామికతపై అవగాహన కల్పించడంతో పాటు, తదుపరి పదిహేను రోజుల పాటు పరిశ్రమ నిర్వహణ, ఉత్పత్తుల విక్రయం, నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. భవిష్యత్తులో ఆచరణీయ పరిశ్రమల కోసం పరిశ్రమల నమోదు మరియు బ్యాంకు రుణ సౌకర్యం కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, అలీప్ కమిటీ సభ్యురాలు పద్మావతి అన్నపూర్ణ, శిక్షణ కార్యక్రమ సమన్వయకర్త భరత్ రెడ్డి, ఎఎన్ఎఫ్ సహాయక ప్రాజెక్టు మేనేజర్ అనూరాధ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఫౌండేషన్ తరపున సాయం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
### రాష్ట్రస్థాయి ర్యాంకర్ అక్షరకు అభినందనలు
### ఆర్థిక సహాయం అందజేత



వరంగల్, జూన్ 17 తొలి క్రాంతి: చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన విద్యార్థులకు ప్రోత్సాహమివ్వాల్సిన అవసరం ఉందని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలోని "గంట రవికుమార్ ఫౌండేషన్" తరపున పేద విద్యార్థులకు అవసరమైన విద్యా సహాయాలు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.మంగళవారం నాడు గ్రేటర్ వరంగల్ నగరంలోని 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌కు చెందిన విద్యార్థినీ బావండ్లపల్లి అక్షరను జిల్లా అధ్యక్షుడు వ్యక్తిగతంగా అభినందించారు. అక్షర ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర గురుకుల ఐదవ తరగతి ప్రవేశ పరీక్షల్లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించి ప్రతిభను చాటుకుంది.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ — "అక్షర సాధన ప్రతిభకు ప్రతిబింబం. మొదటి తరగతి నుంచి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతూ పేదరికాన్ని తట్టుకుని రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించగలగడం గర్వకారణం. ఇలాంటి పిల్లలు మన సమాజానికి ఆత్మవిశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం. వారి అభ్యాసాన్ని మరింత ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఫౌండేషన్ తరపున అవసరమైన ఆర్థిక, విద్యా సహాయాన్ని అందిస్తాం," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బద్రునాయక్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ, సభ్యులు సామల వేణు, కందుకూరి విజయ్‌కుమార్, కాల్వల వాసు, కాళీ రాజు, బోడకుంట్ల శివకుమార్, స్థానికులు బొల్లె సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.చదువులో ప్రతిభ చూపిన అక్షరకు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె భవిష్యత్తు లక్ష్యాల్ని తెలుసుకొని, అవసరమైన సాయం అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో నూతన నవోదయ విద్యాలయం ఏర్పాటు

నవోదయ విద్యాలయాలు కేవలం విద్యను అందించడమే కాదు, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధత కల్పించేలా పనిచేస్తాయని చెప్పారు.గ్రామీణ యువతకు మెరుగైన భవిష్యత్తు దిశగా దారి చూపే ఈ విద్యాసంస్థలు, వారి ప్రతిభను దేశస్థాయిలో వెలుగులోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి మొత్తం 21 నవోదయ విద్యాలయాలు అవసరమన్నా, కేవలం ఏడింటికే మంజూరు చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, మిగిలిన జిల్లాలకు కూడా విద్యాలయాలు మంజూరు చేయాలనే డిమాండ్ కొనసాగుతుందని నామ తెలిపారు.

### బీఆర్ఎస్ పార్టీ కృషికి ఫలితంగా రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు మంజూరు
### –నామ నాగేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెంలో నూతన నవోదయ విద్యాలయం ఏర్పాటుబీఆర్ఎస్ పార్టీ కృషికి ఫలితంగా రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు మంజూరు – నామ నాగేశ్వరరావుహైదరాబాద్/ఖమ్మం, జూన్ 17 తొలి క్రాంతి:తెలంగాణ రాష్ట్రానికి ఏడు కొత్త జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరవడం బీఆర్ఎస్ పార్టీ సాగించిన నిరంతర కృషికి నిదర్శనమని ఖమ్మం మాజీ ఎంపీ, బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత నామ నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, మహబూబ్‌నగర్, మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఈ విద్యాసంస్థలు స్థాపించబోతున్నాయని పేర్కొన్నారు. సంబంధిత శాఖల సమాచారం మేరకు ఈ విద్యాలయాల్లో తరగతులు జూలై 14 నుంచి ప్రారంభం కానున్నట్లు చెప్పారు. దీంతో రాష్ట్రంలో నవోదయ విద్యాలయాల మొత్తం సంఖ్య 16కు పెరిగిందన్నారు.నూతన జిల్లాల ఏర్పాటుకు అనుగుణంగా నవోదయ విద్యాలయాల అవసరాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం తొలి నుంచే గుర్తించిందని, ఈ దిశగా తాను 17వ లోక్‌సభలో బీఆర్ఎస్ తరఫున పదే పదే డిమాండ్ చేసిన విషయాన్ని నామ గుర్తు చేశారు. పార్లమెంట్ వేదికపై వినిపించిన వాదనలు, కేంద్ర ప్రభుత్వానికి రాసిన లేఖలే ఈ ఫలితానికి దారితీశాయని తెలిపారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కూడా ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.భద్రాద్రి కొత్తగూడెం వంటి వెనుకబడిన జిల్లాల్లో ఈ విధమైన విద్యాసంస్థల ఏర్పాటుతో గ్రామీణ ప్రతిభావంతులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడానికి ఇది దోహ



దపడుతుందని నామ అభిప్రాయపడ్డారు.



## వధూవరులను ఆశీర్వదించిన సోయం వీరభద్రం

ములకలపల్లి, జూన్ 17 తొలి క్రాంతి: ములకలపల్లి మండలం పాత గంగారాం గ్రామంలో ఇర్పా వెంకటేష్–జ్యోతి దంపతుల కుమార్తె ఇర్పా రుక్మిణి వివాహం జరిగింది. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుడు సోయం వీరభద్రం వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఇర్పా ప్రసాద్, సోయం సత్యనారాయణ, సోయం నాగేంద్రబాబు మరియు ఇతర బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సులబ్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి



ఇల్లందు, జూన్ 17 తొలి క్రాంతి:సులబ్ సంస్థలో పనిచేస్తున్న సింగరేణి కార్మికులకు మూడు నెలలుగా జీతాలు లభించలేదు. ఈ నేపథ్యంలో తక్షణమే జీతాలు చెల్లించాలని కోరుతూ కార్మిక సంఘం టీయూసీఐ నేతలు జీఎం వీసం కృష్ణయ్యకు వినతిపత్రం ఇచ్చారు.సంస్థకు మూడేళ్ల పొడిగింపు ఇవ్వడం వల్ల జీతాలు నిలిపివేశారని, దీనివల్ల కార్మికులు తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని సంఘం నాయకులు షేక్ యాకుబ్, కొత్తపల్లి రఘు తెలిపారు. పిల్లల పాఠశాలలు మొదలైన ఈ సమయంలో కార్మికులు అప్పులు చేయలేని స్థితిలో ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గారావు, విజయ్, శారద, శోభ, చంద్రు, ఇస్తారు, లక్ష్మణ్, మధు పాల్గొన్నారు.

## వెంకట మోహన్ రావుకు టీబీజీకేఎస్ ఘనసన్మానం



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 తొలి క్రాంతి: కొత్తగూడెం ఏరియా డిజిఎం పర్సనల్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకట మోహన్ రావును టీబీజీకేఎస్ నేతలు శాలువ కప్పి, బొకే అందించి ఘనంగా సన్మానించారు. ఇల్లందు ఏరియా నుంచి ట్రాన్స్‌ఫర్‌పై కొత్తగూడెం ఏరియాకు వచ్చిన వెంకట మోహన్ రావుకు తాజా పదవిలో విజయవంతంగా కొనసాగాలని నేతలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం, ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ సభ్యులు కాగితపు విజయ్ కుమార్, బ్రాంచ్ సెక్రటరీ అశోక్, తిరుపతయ్య, పిట్ సెక్రటరీలు ఆంజనేయులు, జి.ఎస్.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, గణేష్, రాజ్ కుమార్ తదితర టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి
### కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి బ్యూరో, జూన్ 17 తొలి క్రాంతి: జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి రహదారి భద్రతపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి వెంటనే అప్రయత్నంగా ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలాఖరుకు రహదారులపై ఉన్న గుంతలు పూర్తిగా పూడ్చాలని సూచించారు.ప్రమాద సమయంలో తక్షణ చికిత్స అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రణాళిక రూపొందించాలన్నారు. జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ శాఖలు సమిష్టిగా రహదారి పరిస్థితులను పరిశీలించి ప్రమాద కారకాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.అత్యవసర సందర్భాల్లో త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు అనువైన రహదారులు, ఆసుపత్రులను గుర్తించాలని, ట్రామా కేర్ సదుపాయాలను మెరుగుపరచాలని అన్నారు. రామవరం ట్రామా కేర్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా, ప్రతి నియోజకవర్గంలో సి పి ఆర్ మానిక్యూర్ కిట్లు అందుబాటులో ఉండేలా చూడాలని, సిబ్బందికి సిపిఆర్ శిక్షణ ఇవ్వాలని చెప్పారు. ప్రమాదాల నివారణకు రహదారులపై సైన్‌బోర్డులు, జీబ్రా లైన్లు, రేడియం స్టిక్కర్లు, స్టాపేజీలు ఏర్పాటు చేయాలని సూచించారు.వాహనాలు అబద్ధంగా నడిపే వారు, మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రమాదకరమైన మలుపుల వద్ద చెట్లను తొలగించాలని, ముఖ్య కూడళ్లలో పార్కింగ్ స్థలాలను గుర్తించాలని, ఖమ్మం మున్సిపాలిటీలోని పెద్ద బజార్, చిన్న బజార్ ప్రాంతాల్లో అనువైన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలన్నారు.అంతేగాక, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మోటార్ వాహనాల వృద్ధితో ప్రమాదాలు పెరుగుతున్నాయని, వాటి నివారణకు సమగ్ర చర్యలు అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రహదారి భద్రతపై రూపొందించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్, డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాసరావు, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పంచాయతీ అధికారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.






## ఉద్యోగ నియామకాలపై కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఆందోళన

### సౌదా నియామకాల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి : కార్మిక సంఘాల డిమాండ్

కొత్తగూడెం, జూన్ 17 తొలి క్రాంతి:కొత్తగూడెంలోని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ఉద్యోగాల పేరుతో సౌదా సంస్థ చేపట్టిన నియామక ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ, సింగరేణి డివిజన్ వ్యక్తిగత శాఖాధికారి మోహన్ రావుకు కాంట్రాక్ట్ కార్మిక సంఘాల సంయుక్త చర్యా సమితి వినతిపత్రం సమర్పించింది.ఈ కార్యక్రమానికి ఎన్.సంజీవ్, హైట్ శివ, జెట్టి మోహన్, రవి గౌడ్ లు నేతృత్వం వహించగా, ఐఎన్‌టీయూసీకి చెందిన ఆల్బర్ట్, హెచ్ఎంఎస్ నాయకుడు గడపల్లి కృష్ణ ప్రసాద్, సీఐటీయూ నేత భూక్యా రమేష్, ఐఎఫ్‌టీయూ నాయకుడు గౌని నాగేశ్వరరావు, బీఎంఎస్ రఘు తదితరులు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ... సింగరేణిలో ఇప్పటి వరకు ఉన్న పద్ధతి ప్రకారం సంస్థే బయోడేటాలు తీసుకొని ఇంటర్వ్యూలు నిర్వహించి స్థానికులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తోందని, కానీ తాజాగా వచ్చిన సౌదా అనే సంస్థ ప్రైవేటు సంస్థల మాదిరిగా నోటీసులు జారీ చేసి నియామక ప్రక్రియను ప్రారంభించిందని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని కార్మిక సంఘాలు మొదటగా సౌదా కార్యాలయానికి వినతిపత్రం ఇచ్చినా స్పందన లభించకపోవడంతో, ఈ రోజు సింగరేణి కొత్తగూడెం జిఎం కార్యాలయం ఎదుట డివిజన్ అధికారికి వినతిపత్రం అందజేశామని చెప్పారు.ఈ నియామకాల ప్రక్రియ కొనసాగితే స్థానికంగా ఉన్న 600 కుటుంబాలకు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, ఇప్పటికే తమ భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలు జీవనోపాధికి సింగరేణిపై ఆధారపడుతున్నాయని గుర్తుచేశారు.స్థానికుల హక్కులను పరిరక్షించకపోతే దశల వారీగా తీవ్ర ఆందోళనలు చేపడతామని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నేతలు చిన్ని, వాసు, ఆంజనేయులు, రామ్ చందర్, యాకయ్య, అశోకు, నాగయ్య, శ్రీను, రవి, మాధవరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## గనుల భద్రతపై అవగాహన

### - డిడిజిఎంఎస్ బృందం సందర్శన

భద్రాద్రి కొత్తగూడెం సింగరేణి, జూన్ 17 తొలి క్రాంతి:కొత్తగూడెం ఏరియాలో గనుల భద్రతపై అవగాహన కల్పించేందుకు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డిడిజిఎంఎస్), సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్‌కి చెందిన టీ.ఆర్. కన్నన్ బృందంతో కలిసి ఇల్లందు బంగ్లాలను సందర్శించారు.ఈ సందర్భంగా సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈ&ఎం) డి. సత్యనారాయణ రావు పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం అధికారులు గనులలో తీసుకుంటున్న భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించి, ప్రమాదాల నివారణకు అవసరమైన సూచనలు ఇచ్చారు.భద్రతపై అవగాహన కల్పించే ఇంటరాక్టివ్ సెషన్ తేదీ 19.06.2025న ఇల్లందు క్లబ్‌లో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో డిడిజిఎంఎస్ బృంద సభ్యులైన ఆనంద్ వేల్ (ఎలక్ట్రికల్), అశోక్ కుమార్ (మైనింగ్), సనత్ కుమార్, దిలీప్ కుమార్ (మెకానికల్), కమలేష్ కుమార్, వర్మ తదితర మైన్స్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.సింగరేణి సంస్థకు చెందిన కొత్తగూడెం జిఎం ఎం. షాలేం రాజు, ఇల్లందు జిఎం వి. కృష్ణయ్య, జిఎం (సేఫ్టీ) సిహెచ్. శ్రీనివాసరావు, కేజీ తివారి, ఎన్. దామోదర్ రావు, జీవి కోటిరెడ్డి, ఎం. వెంకటేశ్వరరావు, గామలపాటి వెంకట మోహన్ రావు, గోవర్ధన్ హరీష్, ఖలీల్ అహ్మద్, అభిలాష్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## సి గ్రేడ్ అర్హత పరీక్ష నిర్వహించాలి

### –టిబిజికెఎస్

కొత్తగూడెం, జూన్ 17 తొలి క్రాంతి:అర్హులైన ఈపి ఆపరేటర్లకు సి గ్రేడ్ అర్హత పరీక్ష తక్షణమే నిర్వహించాలని టిబిజికెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు కోరారు. మంగళవారం ఓసీ–2ని సందర్శించిన ఆయన, ఆపరేటర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మార్చిలో నిర్వహించిన స్పెషల్, ఏ, బీ గ్రేడ్ పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారికి పదోన్నతులు ఇవ్వకపోవడం, సి గ్రేడ్ టెస్ట్ నిర్వహించకపోవడం బాధాకరమని తెలిపారు. డ్యూటీ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆపరేటర్లు నిర్విరామంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు.యంత్రాల పనితీరుపై లాక్‌బుక్‌లో నమోదు చేయడంలో జాగ్రత్త పాటించాలనీ, అధికారులు వాటిని పరిశీలించి మెరుగులు చేకూర్చాలని సూచించారు. కార్యక్రమంలో ముకేశ్ కుమార్, సేవా, ఇమ్రాన్, వినయ్, రేవన్ తదితరులు పాల్గొన్నారు.